ఈనెల 8వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- విశాఖ ఉక్కును కాపాడుకుందాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చెయ్యాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ ఆలోచనను విరమించుకోవాలని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలనే డిమాండ్‌తో ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్ లో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష, ప్రజా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థి యువజన సంఘాల, అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ రావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ సాలిన నారాయణస్వామి, సిపిఐ పార్టీ నాయకులు చాపర వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, తెలుగు యువత అధ్యక్షులు జయదేవ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సంతోష్, జనసేన నాయకులు హరి, హేమ చలపతిలు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని అలాంటి ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేసేందుకు ముందుకు సాగు తుందని, వీరుల త్యాగఫలం కారణంగా విశాఖ ఉక్కు నిర్మాణం సాధ్యమైందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి కానీ ప్రభుత్వ ఆస్తులను అమ్మకం చేయడం అన్యాయం అన్నారు. ప్లాంటును ప్రైవేటీకరణ చేయకుండా అందరి కృషితో కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌ను ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ప్రసాద్, వైకుంఠ రావు, కృష్ణ, జనసేన నాయకులు భాస్కర్, కిషోర్, సిపిఐ నాయకులు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో పంట పొలాలను సీపీఐ నాయకులు పరిశీలన

విశాలాంధ్ర-కంచిలి: మండలంలోని కుమ్మరినౌగాం పంచాయతీ లోని పలు గిరిజన గ్రామాల్లో నీరు లేక పంట పూర్తిగా దెబ్బతినడం తో ఆ విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజక వర్గ సీపీఐ ఇంచార్జీ సాలిన నారాయణ స్వామి, రైతు సంఘం నాయకులు చాపర వెంకటరమణలు గురువారం పంట పొలాలను సందర్శించారు. గిరిజనుల తో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి, వెంకటరమణలు మాట్లాడుతూ నీరు లేక పంటలు ఎండి పోవడం తో గిరిజనులు తీవ్ర నష్ట పోయారని, ఇప్పటికే పంట కు మదుపు ఎక్కువ మొత్తంలో పెట్టినా పంట చేతికి అందని పరిస్థితి లో ఉందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు పంట పొలాలను సందర్శించి పంట నష్టం నమోదు చేసి వారికి పంట నష్ట పరిహారం వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. మీ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకు సీపీఐ మీకు అండగా ఉంటుందని గిరిజనులకు బరోసా కల్పించారు. వీరితో పాటు ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు సీ హెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం అంతిమ ధ్యేయం

- పారదర్శకత గల పాలనలో ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్రం
- జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నివర్గాల వారికి న్యాయం
- ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అంద జేస్తు న్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మి నేని సీతారాం పేర్కొన్నారు. గురువారం ఆమదాలవలస మండలం చింతల పేట సచివాలయం పరిధిలోని బొబ్బిలి పేట గ్రామా%శీ%లో స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో గల ప్రజానీకంతో ఆయన మమే కమయ్యారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఒకొక్క లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం అంది%శీ%దో వివ రించారు. స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పండని పలువురిని అడిగారు.తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టిలో పెట్టారు.వాటిని అప్పటి కప్పుడే పరిష్కరించేలా చొరవ చూపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాల న్నదే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు. గ్రామానికి చెందిన పలువురుతో మాట్లాడి,.వారి నుంచి సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులు గురించి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీ లు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణి కంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగ నన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శమని కొనియాడారు. రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేసే రైతన్నలకు చేదోడుగా నిలుస్తు న్నారన్నారు. ముందుగా చింతల పేట గ్రామం లో సుమారు 61.50 లక్షల నిధులతో, దండే వలస గ్రామంలో సుమారు 32 లక్షలతో మరియు బొబ్బిలి పేట గ్రామంలో 65.50 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గురుగుబెల్లి చలపతి, గురుగు బెల్లి చంద్రయ్య, గురుగుబెల్లి నీలరావు, చిలకలపల్లి సురేష్,దాసు నాయుడు, ఎన్ని రామచంద్రయ్య, గురుగుబెల్లి ప్రభాకర్ టి రామారావు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

ఆర్ హెచ్ పురం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈ మండలం రుంకుహనుమంతపురం పంచాయతీ సర్పంచ్ ఎన్ని మన్మదరావు చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు శ్రీకేష్ లాఠకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సంబంధిత ఉత్తర్వులు సంతబొమ్మాలి ఎంపీడీవో కార్యాలయానికి చేరాయి. రుంకు హనుమంత పురం పంచాయతీలో పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని, గతంలో ఆ గ్రామానికి చెందిన లోళ్ల శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్కు, సబ్ కలెక్టర్కు, ఎంపీడీవోకు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు డిఎల్పిఓ ఎల్ రమణ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై దర్యాప్తు చేశారు. 2021 22 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ నిధులు దుర్వినియోగము అయ్యాయని నిర్ధారించిన మేరకు, సర్పంచ్ ఎన్ని మన్మధరావు చెక్ పవర్. రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విషయమై సంతబొమ్మాలి మండలం ఈవోపీఆర్డి గోపాలరావును వివరణ అడగ్గా, పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయినట్లు అప్పట్లో దర్యాప్తులో వెల్లడైందని, ఈమేరకు చెక్కభవ రద్దు చేస్తున్నట్లు ఆయన వివరణ ఇచ్చారు. సంబనించిన ప్రతిని పంచాయితి కార్యదర్శి మల్లేశ్వరరావు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కొత్తూరుపై ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రత్యేక దృష్టి

ప్రత్యర్థులు, ఆశావహులే ఇక్కడ నాయకులు

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉంతప్పటికి కొత్తూరు మండలం పైన ఎక్కువ దృష్టి పెట్టారు ఇందుకు కారణం నియోజిక వర్గంలో కొత్తూరుతో పాటు హిరమండలం, ఎల్.ఎన్.పేట, పాతపట్నం ,మెలియపుట్టి మండలాలున్నాయి. జనాభా ఓటర్ల పరంగా కొత్తూరు మండలం పెద్దది ,ఇక రాజకీయంగా చూద్దాం. టీడీపీ సిటింగ్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ కొత్తూరు మండలంకు చెందినవారు, ఇక రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ టికెట్ గట్టిగా ఆశిస్తున్న కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు ది కొత్తూరు మండలంకు చెందినవారే ఇక్కడ మండల పరిషత్‌లో అధికారం ఎంపీపీ సవర సావిత్రి కూడా వైస్ ఎంపీపీ. లోతుగెడ్డ వర్గానికి చెందినవారే కొత్తూరు మాజీ దివంగత ఎంపీపీ గోగుల చెళ్ళంనాయుడు కుమారుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ. మాజీ చైర్మన్ గోగుల మాధవి ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు వైసీపీలో కీలకం ఈ యన గత కొంతకాలంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే శాంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు .ఇటు స్వంత పార్టీ లో ప్రత్యర్థులు ,టీడీపీ సిట్టింగ్ అభ్యర్థిమాజీ ఎమ్మెల్యే కలమట కొత్తూరు మండలం కు చెందిన వారే, ఈ పై కారణాల తో ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు మండలం లోనే తరుచూ ఎక్కువ సార్లు పర్యటనలు చేస్తున్నారు. ఏదిఏమైనా రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో రాజకీయంగా కొత్తూరు మండలం వైసీపీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి కీలకం కానుంది అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర -ఆమదాలవలస: వంశధార ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకలో తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఆముదాలవలస ఎస్సై వై.కృష్ణ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించి ఇసుకను అక్రమంగా తరలించేందుకు ఉపక్ర మించిన శీర సంజీవరావు, పి అప్పలసూరి, బి అప్పలనాయుడుకు చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను చిట్టి వలస ప్రాంతంలో పట్టుకున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర-కవిటీ: ఈనెల 4వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు తిరుపతిలో జరగబోయే అండర్ 19 వాలీబాల్ పోటీలకు మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాడెం ఈశ్వరరావు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న జే జయంతి,వై యాష్మ,జి కల్పన, వై వెన్నెల అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలలో విజయం సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరరావు, పిడి, ఉపాధ్యాయ సిబ్బంది ఆకాంక్షించారు.

పాఠశాల భవన నిర్మాణానికి శంకస్థాపన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం భావనపదు పంచాయతిలో, భావనపదు గ్రామంలో ఎంపిపి పాఠశాల నూతన భవన నిర్మాణానికి. పంచాయతీ సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి, ఎంపీటీసీ, బుడ్డా రాజ్యలక్ష్మి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సరిపడ్డ తరగతి గది వేగంగా నిర్మాణం జరిగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు, వార్డు మెంబెర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 4న ఆదిత్యుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-అరసవల్లి: శనివారం 4వ తేదీ ఉదయం 08-00 గంటలకు శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో శ్రీకాకుళం జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి చంద్రశేఖర్, ఆలయ పాలకమండలి చైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసి రావు, ఆలయ పాలకమండలి సభ్యులు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగునని ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి సాగులో తయారుచేసిన బెల్లం సిద్ధం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా రైతులు బెల్లం తయారీ పనిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి మాట్లాడుతూ చేపేనపేట, నిమ్మతొర్లువాడ గ్రామాలలో రైతులు కొత్త బెల్లాన్ని తయారు చేస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు బెల్లం తయారు చేసిన యూనిట్స్ దగ్గర మేము ఉండి వాళ్ళతో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ఈ బెల్లాన్ని తయారు చేయిస్తున్నామని ఈ సంవత్సరం దిగుబడి ఆశాజనకంగా వస్తుందని అన్నారు. అలాగే బెల్లానికి మంచి ధర ఉంటే ఇంకా ఎక్కువ ఆసక్తితో ప్రకృతి సేద్య బెల్లాన్ని తయారు చేస్తున్నామని రైతులు తెలుపుతున్నారని అన్నారు.

ప్రభుత్వం పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : మండల కేంద్రానికి సమీపంలో ప్రభుత్వ పెట్రోల్ బంకు ఏర్పాటుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ స్థల పరిశీలన చేశారు. సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నట్లు జెసి నవీన్ తెలిపారు. ఇప్పటికే హిరమండలంలో ఐటీడీఏ ప్రభుత్వ పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసి విజయవంతంగా నడుపుతోందని ఆయన గుర్తు చేశారు. సారవకోటలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

డీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన పేడాడ

విశాలాంధ్ర-అరసవల్లి : డిసిసి అధ్యక్షులుగా డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్లో రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన బొడ్డేపల్లి సత్యవతి అధ్యక్ష బాధ్యతలను, రికార్డులను పేడాడకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పేడాడ మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న బడుగు బలహీనవర్గాలకు గొంతుగా పార్టీ శ్రేణులు వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో పార్టీ నిర్మాణానికి, అభివృద్ధికి చేయాల్సిన కార్యక్రమాలను తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయాలను, సూచనలు, సలహాలను సేకరించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శులు సనపాల అన్నజి రావు, పైడి నాగభూషణ రావు, కోత మధుసూదన్ రావు, హెమరావు చౌదరి, దువ్వల మధుసూదన రావు, దేసెళ్ల గోవింద మల్లిబబు, రెళ్ళ సురేష్, కేవిఎల్ఎస్ ఈశ్వరి, చింతాడ దిలీప్, కొత్తకోట సింహాద్రి నాయుడు, లకినేని నారాయణ రావు, బస్వ షణ్ముఖ రావు, లుకాలపు సింహాచలం, బొచ్చ రమణ, శ్రీరంగం సురేశ్, తెంబూరి మధుసూదన్ రావు, వి.శాంతారావు, పురుషోత్తం యాదవ్, మంత్రి నరసింహమూర్తి, యెస్. స్యమసుందర రావు, బెరీ వెంకట రావు, ఆబోతుల వెంకట్ నాయుడు, కొత్తకోట లక్ష్మి, బాబురావు, పీజే నాయుడు, సిహెచ్ గంగయ్య, రాంప్రసాద్, లక్కీనేని సాయిరాం, కవిటి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి

విశాలాంధ్ర సంతబొమ్మాలి : కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రం నాయుడ 11వ వర్ధంతి సందర్భంగా సంతబొమ్మాలి మండల కేంద్రంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న నాయుడు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు అంతకముందు తెలుగుదేశం పార్టీ నాయకులు సామూహికంగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, కుశెట్టి కాంతారావు, సూరాడ ధనరాజు, సూరాడ దాసురాజు, అరంగి. వసంతరావు, బేండి అరుణ్ కుమార్, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు, కరి విష్ణుమూర్తి, ధూపాన వెంకటరమణారెడ్డి, వంగ అసిరినాయుడు, మోడీ రామచంద్రరావు, సవ్వాన ప్రసాదరావు, చిన్ను రవి, లమత రవికుమార్, లమత చక్రవర్తి, పిట్ట రాజులు, సాకిపల్లి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: దివంగత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు యర్రన్నాయుడు వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కుశాలపురం సింహద్వారం వద్ద యర్రన్నాయుడు విగ్రహానికి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాజీ మంత్రి బందారు సత్యనారాయణమూర్తి మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి జడ్పీ మాజీ చైర్ పర్సన్ చౌదరి ధనలక్ష్మి టిడిపి నాయకుడు గుండ శంకర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాడుదాం

విశాలాంధ్ర-పలాస: విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుదామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వినోద్ అన్నారు.గురువారం పలాస పిడిఎస్ యు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేస్తుందని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, విద్యారంగాన్ని కార్పొరేటీకరిస్తుందని అన్నారు. రైల్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయటం లేదని, ఆంధ్ర రాష్ట్రానికి మణిహారమైనటువంటి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకువచ్చి ఉన్నత విద్య కు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దూరం చేసే కుట్ర చేస్తుందని, సంక్షేమ వసతి గృహ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి అని అన్నారు. అనంతరం పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో నెల్లూరులో జరగుతున్న సందర్భంగా మహాసభల ఆహ్వాన సంఘ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, రవి, సునీల్, జీవన్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి నగదు చెక్కును ఎస్పీ అందజేత

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఎచ్చెర్ల ఆర్మూర్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎం. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక నగదు చెక్కులను అందజేశారు.ఈ మేరకు కుటుంబ సభ్యులను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కుటుంబసభ్యులను పరామర్శి సానుభూతిని తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి ఎం. జ్యోతి, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆడిషనల్ విడో, ఫ్లాగ్ ఫండ్ రూపంలో 75 వేల రూపాయల నగదు చెక్కులను ఎస్పీ అందజేశారు. మీ కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళల అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వారి కుటుంబాలకు రావాల్సిన మిగిలిన ప్రయోజనలు సకాలంలో అందేటట్లు, చర్యలు తీసుకోవాలని కార్యాలయం సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జె. తిపే స్వామి, పరిపాలన అధికారి సిహెచు గోపినాద్, ఆర్ ఐ డి. సురేష్, బి సెక్షన్ సూపర్డెంట్ వై లిల్లీ బాయ్ ఉన్నారు.

బ్రిడ్జికి కూత వేటు దూరంలో ఇసుక తవ్వకాలు



విశాలాంధ్ర-హిరమండలం: వంశధార వంతెన గొట్టా బ్యారేజ్ కు చాలా దగ్గరలో నాలుగు జెసిబి యంత్రాలు సహాయంతో మండల కేంద్రం సుభలయ మెట్ట వంశధార రేవులో నిత్యం లారీలతో ఇసుక ను తరలిస్తున్నారు. గురువారం వంశధార నది లో విశాలాంధ్ర ప్రతినిధి పరిశీలించగా టెన్ టైర్ లారీలతో రాత్రి పగలు అన్న తేడా లేకుండా నిత్యం ఇసుక ను వంశధార రిజర్వాయర్ పనులు నిమిత్తం తరలిస్తున్నారని రాత్రి వేళల్లో శబ్దాలవల్ల నిద్ర కూడా పట్టడంలేదని పలువురు వాపోతున్నారు. ఇదిలాఉంటే రాత్రి వేళల్లో అంబావిల్లి, రెల్లివలస, భగీరధిపురం, పింద్రువాడ వంశధార రేవుల్లో స్థానిక పోలీసులు కనుసన్నల్లో ట్రాక్టర్ లతో ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాక్టర్ లతో రాత్రి 11 గంటల నుంచి 4 గంటల వరకు ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నా స్థానిక పోలీసులు గాని సెబి పోలీస్‌లు గాని అరికట్ట లేక పోతున్నారని జిల్లా పోలీస్ యంత్రాంగం దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణా అరికట్టి బ్రిడ్జి కి కూత వేటు దూరం లో ఇసుక త్రవ్వకాలు నిలుపుదల చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఒక టైర్ బండి ఇసుక స్థానికుల కు 350 రూపాయలకు అమ్ముతున్నారు. దూరాన్ని బట్టి వినియోగదారుల దగ్గర అధిక సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పల్లెల్లో పులి సంచారం

- పశువులపై పంజా విసురుతున్న వైనం
- అటవీశాఖ తీరుపై విమర్శలు

విశాలాంధ్ర-సోంపేట: గ డ చి న వారం రోజులుగా ఇచ్చాపురం నియోజక వర్గంలోని దాదాపు నాలుగు మండలాల్లో గల పల్లెల్లో ప్రతి రోజు పులి సంచరిస్తూ భయాందోళకు గురి చేస్తోంది. గత రెండు రోజులుగా పశువులపై పంజా విసురుతూ అడ్డంగా కొరికి చంపుతోంది. దీంతో ఒకవైపు ప్రజలు క్షణక్షణం భయంభయంగా గడుపు తుండగా రైతులకు చెందిన పశువులను నిర్ధాక్షిణ్యంగా పులి చంపేస్తుండడంతో ఆయా వర్గాల్లో ఎనలేని ఆందోళన కనిపిస్తోంది. ఇప్పటికొచ్చినా పులిని బంధించడంలో అటవీశాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోగా గ్రామాల్లో పులి అడుగుజాడలు కనిపించడంతో వాటిని గుర్తించిన స్థానికులు అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హడావుడిగా వచ్చి పులి పాదముద్రులు సున్నాలు వేసి ఫోటోలు తీయడం తప్పా అంతకు మించి అటవీశాఖ చర్యలు శూన్యంగానే కనిపిస్తున్నాయని అన్ని వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుమారు వారం రోజుల క్రితం కంచిలి మండలం అమ్మవారిపుట్టుగ, బంజరినారాయణపురం గ్రామాల్లో మొదటిసారిగా గుర్తించిన పులి అడుగుజాడలను మొదలుకుని అనంతరం కవిటి మండలం మీదుగా ఇచ్ఛాపురం మండలానికి కూడా పులి ప్రవేశించినట్లు పులి అడుగుజాడలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మేరకు అటవీ అధికారులు నిర్ధారించారు. ఇచ్ఛాపురం మండలం నుంచి పులి ఒడిశాలోకి ప్రవేశించవచ్చని తద్వారా పశ్చిమ కనుమల్లోకి వెళ్లి అడవుల్లో చొరబడుతుందని అందరూ ఊహించారు. ఇంతలోనే పులి అటు నుంచి మళ్లీ కవిటి, కంచిలి మండలం మీదుగా గురువారానికి సోంపేట మండలం బెంకిలి గ్రామ పరిసరాల్లో దాక్కున్నట్లు అటవీ అధికారులు భావిస్తున్నారు. సాయంత్రం చీకటి పడగానే పులి సంచారం మొదలై సూర్యోదయం వరకు వివిధ ప్రాంతాల్లో సంచరించి ముఖ్యంగా ఆవులను మట్టుపెడుతుంది. ఈ క్రమంలోనే కవిటి మండలం సహలాలపుట్టుగ పంచాయతీ లోను, అలాగే కంచిలి మండలం మండపల్లి గ్రామంలోను, సోంపేట మండలం కర్తలిపాలెం గ్రామంలోను రైతులకు చెందిన ఆవులను ఘోరంగా కొరికి చంపడం పట్ల ప్రజల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పులిని బంధించేందుకు కెమెరా ట్రాప్‌లను గాని, పులి బోనులను గాని ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

ఇదిలా ఉండగా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం రోడ్లపై పులి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సోంపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆటో ద్వారా పట్టణంలో పులి సంచారం పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పెద్దపులి ఇప్పటికీ ఉద్దానంలోనే తిష్ట వేయడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది.

ఆశ్రా బ్రోచర్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలాస : ఈనెల 24వ తేదీన న్యూఢిల్లీలో జరగబోయే ఆశ్రా (అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నస్) బ్రోచురని ఆశ్రా డిస్ట్రిక్ జాయింట్ కార్యదర్శి అనిల్‌రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ తమ ప్రాంతానికి పేరు తేవాలని అనిల్‌రాజును అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సనపల సింహాచలం, కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

మెట్టూరు-3లో ఆరోగ్య సురక్ష

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రజారోగ్యాన్నికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని వైసీపీ పాతపట్నం నాయకులు, ఆ పార్టీ జిలాకోసాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాద రావు అన్నారు. గురువారం మండలం మెట్టూరు బిట్ 3 పంచాయితీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొని పరిశీలించారు. గ్రామంలోకి నిపుణులైన డాక్టర్లు, సిబ్బంది వచ్చి ఆరోగ్య పరీక్షలు జరిపి వారికి కావలసిన మందులను ఉచితంగా ఇస్తున్నారు. వారు సంపూర్ణ అరుగ్యవంతులు అయ్యేదాకా వైద్యాధికారులు పర్యవేక్షణ ఉంటుందని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అన్నారు ఈ కార్యక్రమంలో వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకున్నవారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను లోతుగెడ్డ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ సంజీవరావు, హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ వి. శ్రీనివాస రావు తదతరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ మినీ మెనిఫెస్టో కరపత్రాలు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్

విశాలాంధ్ర-కొత్తూరు : బాబు శ్యురిటీ .. భవిష్యత్ కు గ్యారెంటీ నినాదంతో టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ అన్నారు గురువారం మండలం మెట్టూరు గ్రామంలో ఐదు ముఖ్య హామీలు తో ఉన్న మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి టీడీపీ శ్రేణులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య స్థానిక నాయకులు మునికోటి సీతారాం మాస్టర్, పార్టీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి జీ.కమలాకర్, మాజీ సర్పంచ్ బర్రీ గోవిందరావు, గేదెల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సికేడి బాధితునికి పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-కవిటీ : మండల కేంద్రమైన కవిటి గ్రామం పల్లివీధికి చెందిన నరసింగపాడి గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నాడు. ఈమేరకు గురువారం కిడ్నీ బాధితులకు ప్రభుత్వం అందజేస్తున్న సికేడి పెన్షన్ నర్సింగ్ పాడి కి కొత్తగా మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపిటిసి పూడి నీలాచలం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ పొల్లాయి తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడుకు ఘన నివాళి

విశాలాంధ్ర-సోంపేట : మాజీ కేంద్ర మంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి సందర్భంగా గురువారం సోంపేటలో టీడీపీ నేతలు ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్ర మోహన్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, మద్దు కుమార్, చిత్రాడ శేఖర్, లింగరాజు, తమ్మారావు, బదకల జోగారావు, బాబూరావు, గోవిందరెడ్డి, వాసుపల్లి కృష్ణ, బల్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: ప్రజా చైతన్యవంతుడు ప్రజా సేవకుడు కింజరాపు ఎర్రన్నాయుడుని తన ఆశయాలు కొనసాగిస్తామని పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు నరసన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కర రావు అన్నారు. గురువారం చెల్లాయివలసలో మాజీ కేంద్ర మంత్రి దివంగత నేత కీర్తిశేషులు స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా పోలాకి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చెల్లయివలస గ్రామంలో అయన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఎర్రంనాయుడు సేవలను స్మరించుకోవడం పట్ల ప్రజా చైతన్యంకు దిక్సూచిని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలాకి మాజీ సర్పంచ్ లుక లావు రాంబాబు, మైలపిల్లి త్రినాథ్ వెంకునాయుడ, అప్పలరెడ్డి బోర శ్రీను యశోద అప్పోజీ బట్న రాము కూర్మారావు, భగీరథ నీలకంతం కొమర ఎర్రయ్య పైల సాయి, మండల నాయకులు గ్రాముస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్: స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 11 వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 80 ఫీట్ రోడ్ లో ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి, 7 రోడ్ జంక్షన్, కే.అర్ స్టేడియం ప్రజా సదన్ కార్యాలయం, పెద్దపాడు కూడళ్లలో ఎర్రన్నాయుడు విగ్రహాలకు సింహద్వారం ఆ పార్టీ నాయకులు పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యులు కింజరాపు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండ లక్ష్మిదేవి, నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ తదితర నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి + మాజీ కేంద్రమంత్రి, దేశం పార్టీ పూర్వపు పోలిట్ బ్యూరో సభ్యులు, శ్రీకాకుళం జిల్లా కీర్తి ప్రతిష్టలను దేశ నలుమూలల వ్యాప్తి చేసిన స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయ సాధన దశగా ప్రతి ఒక్కరము కృషి చేద్దామని మండల దేశంపార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ అన్నారు. ఎర్రంనాయుడు 11వ వర్ధంతి నేపథ్యంలో మెళియాపుట్టి మండలం కొసమాల గ్రామంలో ఎర్రంనాయుడు విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రంనాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ తో పాటు బొచ్చు లక్ష్మణరావు, ఇప్పిలి కృష్ణారావు, సయ్యద్ సిలార్, బస్వ భాస్కర్ రావు, సయ్యద్ జూర్, మాలతి శ్రీధర్, వెంకటరావు, శంకర్, పలువురు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

కవిటి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎంపీ దివంగత కింజరాపు ఎర్రం నాయుడు అని మాజీ జడ్పీటీసీలు పి కృష్ణారావు, బి.రమేష్ కొనియాడారు. ఈ మేరకు గురువారం మండలంలో కవిటి, బెజ్జిపుట్టుగ తదితర గ్రామాల్లో ఎర్రన్న 11 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కవిటి మూడు రోడ్ల కూడలిలో ఉన్న కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహానికి మాజీ జడ్పీటీసీలు పి కృష్ణారావు,బి రమేష్‌తో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులమీదుగా పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెందాలం సురేష్, బెందాలం తిరుమల రావు,బెందాలం విజయ్ కృష్ణప్రగడ మని బాబు, తమరాల హరినాథ్, సనపల కామేశ్వరరావు, ఎర్ర బాసు ప్రధాన్, పుల్లట సంతోష్, వజ్జ రంగారావు, పూడి రామారావు, రెయ్యి భాగ్యశ్రీ, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో... మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో మాజీ జెడ్పిటిసి పొందల కృష్ణారావు చేతుల మీదగా ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలల్ను వేసి నివాళులర్పించారు.అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషిచేసిన మహోన్నత వ్యక్తి ఎర్రన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బార్ల చిన్నబాబు,తమరాల హరనాథ్,వజ్జ సునీల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి : డ్వామా పీడీ చిట్టిరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రోడ్లుకు ఇరువైపుల, చెరువుగట్లుపై, రైతుల పొలాల్లో నాటే ప్రతి మొక్కను వందకు వందశాతం బ్రతికించుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి. చిట్టిరాజు అన్నారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంతబొమ్మాళి, కొటబొమ్మాళి మండలాలకు చెందిన ఉపాధిహామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించే విధంగా పనులు గుర్తించి నివేదికలు తయారు చేయాలని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో కమ్యూనిటీ సోప్‌పిట్లు గుర్తించి ప్రతి పాదనలు చేయాలని, గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో రూఫ్‌టాప్ ఆర్వేస్టింగ్‌లు ష్టేక్టర్లులను గుర్చించి ప్రతి పాదనలు చేయాలన్నారు. ఇప్పటికే మంజూరు అయిన వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ పి. శ్రావణకుమార్, కోటబొమ్మాళి సంతబొమ్మాళి ఏపీవోలు బి. వాసునాయుడు, ఆరుణ్‌కుమార్, జీఈలు జి. హరిప్రసాద్, మునేంద్ర, సాకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల తరగని నిధులు మొక్కలే

విశాలాంధ్ర- పలాస : భవిష్యత్ తరాల ప్రజలకు తరగని నిధులు మొక్కలేనని డాక్టర్ ప్రశాంతి అన్నారు. గురువారం మండలం రెంటికోటలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో బాదం, కదంబ, కియో, కార్పస్, వేప తదితర మొక్కలను రోడ్లుకు ఇరువైపుల నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనమిచ్చే నిజమైన ఆస్తులు మొక్కలేనని, వాటిని సంరక్షించాలని అన్నారు. అభివృద్ధి పేరుతో మొక్కలను నాశనం చేస్తున్నారని, దీనివలన పర్యావరణం నాశనమవుతుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణానికి మొక్కలు చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శానపురి తిరుమలరావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, రిషికేశ్వరరావు, కామేశ్వరరావు, శ్యామలదేవి, చిన్నారావు, రాజేశ్వరి, అనూష, ధనలక్ష్మీ, భరద్వాజ్, నిరోషా, భారతి, రెంటికోట యూత్ యోగి హేమంత్‌సాయి కిరణ్‌లు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించి రైతన్నలను ఆదుకోండి

విశాలాంధ్ర-నందిగాం : కరువు మండలంగా ప్రకటించి రైతన్నలను ఆదుకోవాలని, గురువారం మండలంలో సర్వసభ్య సమావేశంలో నందిగాం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పూర్తిస్థాయిలో ఆదుకోవాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా కోరారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ వర్ష భావం వల్ల వంశధార ద్వారా కాలువ దిగు ప్రాంతాలకు కూడా కనీసం సాగునీరు సరఫరా జరగలేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో పలు శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పేరాడ భార్గవి, పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, ఎంపీడీవో శివప్రసాద్, చిన్ని జోగారావు యాదవ్, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

చదువుతోనే కొత్త ఆలోచనలు సృష్టించాలి

- గరిమెళ్ళ మేనల్లుడు డాక్టర్ ఈవిఆర్ రావు

విశాలాంధ్ర-పోలాకి: కొత్త ఆలోచనలు సృష్టించడానికి విద్యార్థి దశ నుంచే శ్రీకారం చుట్టాలని గరిమెళ్ళ సత్యనారాయణ మేనల్లుడు డాక్టర్ ఈవిఆర్ రావు అన్నారు. గురువారం ప్రియగ్రహారంలో గరిమెళ్ళ సత్యనారాయణ హైస్కూల్ కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ మేనమామ గారైన గరిమెళ్ల సత్యనారాయణతో స్వీయ పరిచయం ఉందన్నారు. తను సాహిత్య ప్రియులని చదువుతోపాటు కవితలు గేయాలు సాహిత్యం రచనలు వంటివి నిత్య అన్వేషకుడని అన్నారు. దురదృష్టవసత్తు తన నిత్యజీవితంలో సాపాటు తప్పులేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు మీద కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ కృషితో స్మారక చిహ్నం పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడంతో ఆనందించారు. అందుకు తనవంతుగా కృషి చేస్తూ తపాల శాఖ, ట్రస్టులు కృషి చేయాలని కోరారు. శ్రీకాకుళం కేంద్రానికి చెందిన గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు వీజీకే మూర్తి మాట్లాడుతూ దేశం ఆర్థిక అభివృద్ధి స్వాతంత్రమును తీసుకెళ్తున్న రోజులలో ఉన్నామన్నారు. గరిమెళ్ళ సత్యనారాయణ ఆశయాలను ప్రజల ముందు ఉంచుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్ఫూర్తి పొందుటకు గరిమెళ్ళ ప్రథముడని కొనియాడారు. గరిమెళ్ళ సత్యనారాయణ మనమడు యరగంట్ల లక్ష్మణరావు మాట్లాడుతూ గరిమెళ్ళ ఆశయాలు కొనసాగించుటకు కృషి చేస్తున్న ట్రస్టులకు అభినందనలు తెలిపారు. తపాలా శాఖ ఐపీఓ షణ్ముఖరావు మాట్లాడుతూ గరిమెళ్ళ స్మారక ఫోటోతో పోస్టల్ స్టాంపు ఆవిష్కరణకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. అందుకు ట్రస్ట్ నిర్వాహకులు గ్రామస్తులు బంధువులు కృషి చేయాలని కోరారు. గరిమెళ్ళ జయంతోత్సవాల కమిటీ నిర్వాహకులు ఇలాపండ గణపతిరావు గరిమెళ్ళ పాటలుతో సభను ఆకట్టుకున్నారు. జరిగిన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సుధాకర్ బాడన రాజు మాట్లాడారు. గరిమెళ్ళ సత్యనారాయణ వ్యవస్థాపక జయంతోత్సవాల కమిటీ ప్రతినిధి దుబ్బ కోటేశ్వరరావు చేసిన వందన సమర్పన కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గా రావు, అరుణ కుమారి, రామారావు, రామకృష్ణ, శివప్రసాద్, మోహనరావు, సుజాత, గౌరీ శంకర్, పిఈటి గోపిలతోపాటు యువ శాస్త్రవేత్త రౌతు మోహన్ కుమార్, డాక్టర్ ఈవిఆర్ కుమారుడు భాను, ఎం మాధవరావు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడి ఆశయసాధనకు కృషి చేస్తాం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: దివంగత నేత ఎర్రన్నాయుడు ఆశయసాధనకోసం కృషిచేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలిశాసన సభ సభ్యుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడులు అన్నారు. స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి సందర్భంగా గురువారం నిమ్మాడలో ఎర్రన్న ఘాట్‌వద్ద ఎంఎల్‌ఏ, ఎంపీలతో పాటు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. నిరంతరం రైతాంగం శ్రేయస్సుకు పాటుపడే ఎర్రన్నాయుడు సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని అందులో భాగంగానే తాము జిల్లాలో గల ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేశామని తెలిపారు. నిమ్మాడ గ్రామంలో ఎర్రన్న విగ్రహానికి ఎంఎల్‌ఏ అచ్చెన్నాయుడుతో పాటు ఎంపీ రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం, నరసన్నపేట, పలాసా, పాతపట్నం మాజీ ఎంఎల్‌ఏలు గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, గౌతు శివాజీ, కలమట వెంకటరమణ, మాజీ ఎంఎల్‌ఏ బగ్గు లక్ష్మణరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌత శిరీష, కోటబొమ్మాళి ఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్‌లతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊడికలపాడు గ్రామంలో ఎర్రన్న విగ్రహానికి చీపుర్లపాడు మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు, హరిశ్చంద్రపురంలో ఎర్రన్న విగ్రహానికి మాజీ సర్పంచ్ పూజారి శైలజాసత్యనారాయణ, కోటబొమ్మాళిలో ఎర్రన్నాయుడు పార్కు, మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మాజీ జెడ్‌పీటీసీ పద్మజ శ్రీనివాసరావు, బోయిన గోవిందరాజులు, కోరాడ గోవిందరావు, వాన లక్ష్మి, బెండి అన్నపూర్ణ, బాడాన రవణమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం మండలాలతో పాటు జిల్లాలో పలు మండలాలకు సంబందించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఉన్న ఎర్రన్నాయుడు, ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి సందర్భంగా మోగ రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంతో పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.

అసమానతలు లేని అభివృద్ధి కావాలి

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏబి. నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: అసమానతులు లేని అభివృద్ధి కావాలని రాష్ట్ర సిపీఎం కార్యవర్గ సభ్యులు ఏబి. నాగేశ్వరరావు అన్నారు. గురువారం కొత్తపేట జంక్షన్ వద్ద ప్రజా రక్షణబేరి బస్సు యాత్రలో భాగంగా అయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారుకానీ సామాన్య, మధ్య తరగతి కార్మికులకే ఏ రకమైన అభివృద్ధి చేయలేదని కేవలం అధాని, అంభాని వంటి కార్పోరేట్ సంస్థలకు అభివృద్ధి చేశారే తప్ప సామాన్య మానవులకు అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు. కరువు మండలాలగా 103 మండలాలను ప్రకటించారని కాకి లెక్కలు చెబుతున్నారే తప్ప రాష్ట్రంలో కరువు మండలాలు చాలా ఉన్నాయన్నారు. వ్యవసాయ కార్మికులను ఆదకోవాలని, జీడీ, వరి వంటి పంటలను గిట్టుబాటుధర కల్పించి రైతాంగాన్ని అదుకోవాలని, రైస్‌మిల్లుల్లో, గ్రానేట్ తదితర పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు రూ.25వేలు కనిస వేతనం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్యాస్ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయని దీంతో రూ. 400లకే గ్యాస్ ప్రతిఇంటికి ఇవ్వవచ్చునని, కానీ మన గ్యాస్‌ను గుజరాత్‌కు తీసుకుపోయి మనకు గ్యాస్ బండ రూ. 1200లకు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఒక్క రూపాయికే యూనిట్ విద్యుత్ అందించవచ్చునని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోర్పేరేట్ సంస్థలకు దొహదపడి వారికి నచ్చిన రేట్లుకు విద్యుత్ అందిస్తున్నారని ఆయన ఆరోపించారు. వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్లు రూ. 5వేలు అందించాలని, ముఖ్యంగా ఈనెల 15న విజయవాడలో జరగనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షుడు దుప్పల గోవిందరావు, హనుమంతు ఈశ్వరరావు, నంబూరు షన్ముఖరావు, గొండు నీలన్న, సనపల ఆనందరావు, బోర శ్రీను, దుంపల తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిఐటియు వారు అలపించిన విప్లవగీతాలు ప్రజలకు అకట్టుకున్నాయి.

సైనిక కుంటుంబాలకు ఎంపీ చేయూత

- ఎర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా ఎర్రన్న జవాన్ మిత్ర ఆవిష్కరణ
- ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అందజేత
- అమర జవాన్ కుటుంబాలకు సోదరుడిగా అండగా ఉంటానని హామీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: దేశం కోసం, ప్రజలంతా క్షైమంగా ఉండటం కోసం.. తమ ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల కుంటుంబాలకు అండగా బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఎర్రన్న జవాన్ మిత్ర కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర మాజీమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి సందర్భంగా నిమ్మాడలో జరిగిన కార్యక్రమంలో జవాన్ మిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సైనిక ఉద్యోగుల సంఘం, సైనిక వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో గుర్తించిన 20మంది అమర జవాన్ కుటుంబాలకు.. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. తన తండ్రి జ్ఞాపకార్థం వీటిని అందిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. మనందరి కోసం తమ కుటుంబ పెద్దను త్యాగం చేసిన సైనికుల కుంటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఓ ప్రజాప్రతినిధిగా, సోదరుడిగా అండగా ఉంటానని ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. తనను కూడా సైనికుల కుంటుంబాలు ఇంటి సభ్యుడిగానే భావించాలని కోరారు. దేశానికి అత్యధిక మంది సైనికులను అందిస్తున్న జాబితాలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారి త్యాగాలకు సిక్కోలు ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. అలాగే... మాజీ సైనిక ఉద్యోగ సంఘం ప్రతినిధులు సమస్యలపై ఇటీవల కలిశారని, వాటిని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెంనాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ విప్ కూన రవికుమార్, మాజీమంత్రులు బండారు సత్యనారాయణమూర్తి, గౌతు శ్యాంసుందర్ శివాజీ, మాజీ ఎమ్మెల్యేలు గుండా లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెండా దాస్ నాయుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎర్రమనాయుడు వర్ధంతి కార్యక్రమాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రంనాయుడు 11వ వర్ధంతి కార్యక్రమాలు సంతబొమ్మాళి మండలంలో వాడవాడల గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా బోరుభద్ర కూడలిలో ఎర్రన్న నాయుడు విగ్రహానికి మాజీ ఎంపీటీసీ వజ్జ ప్రభాకర్ రావు, ఆధ్వర్యంలో. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నిమ్మాడలో ఉన్న ఎర్రం నాయుడు ఘాట్ వద్ద మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి

సూరార దాసురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు అభిమానులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో మెరుగైన సేవలు

- ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే సి రెడ్డి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం ఐటి క్యాంపస్ లో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు ఛాన్సలర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి తెలిపారు సమీపంలోని ఎస్ఎం పురం కొండపై ఉన్న ఇక్కడ క్యాంపస్ ను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంతోపాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఆటంకము లేకుండా 23 లక్షల రూపాయలతో 2050 కె.వి సామర్థ్యం గలరా జనరేటర్ ను ఏర్పాటు చేశామని దీంతో ఈ క్యాంపస్ లోని 4 వేల మంది విద్యార్థులకు అన్ని విధాల సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడేలా రూ 3.6 కోట్లతో చేపట్టిన వర్క్ షాప్ లాప్స్ నిర్మాణం దాదాపు పూర్తయిందని, ఈ నెల రెండో వారంలో ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా భవనములో వెయ్యి మంది విద్యార్థులకు తరగతుల నిర్వహించేలా ఓ బ్లాకు ఈనెలాఖరు నాటికి సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే 2.6 కోట్లతో నిర్మించిన డైనింగ్ హాల్స్ వినియోగంలోకి వచ్చాయన్నారు. ఇక్కడ క్యాంపస్ లో వ్యర్థ జలాలను తిరిగి మొక్కల పెంపకానికి వినియోగించేలా ప్లాంట్ ఏర్పాటుకు రూ 2.4 కోట్లతో టెండర్లు ఖరారు అయ్యాయని చెప్పారు. ట్రిబుల్ ఐటీ నిర్మాణాల్లో ఉన్న పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రావు ఓఎస్డి ప్రొఫెసర్ ఎల్ సుధాకర్ బాబు, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ తమ్మిరెడ్డి వెంకటరెడ్డి, క్యాంపస్ ఇంజనీర్లు తేజ్ కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల గరిష్ట వయో పరిమితి 47కు పెంచాలి

- జిల్లా బీజేపీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రభుత్వ ఉద్యోగులు జనరల్ నిరుద్యోగులకు నిర్దేశించిన వయోపరిమితి వయసు18 - 47 సంత్సరాలు చేయాలని, జీవో నంబర్ 109 సవరించిన అనంతరం నోటిఫికేషన్ వెలువడేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భాజపా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు డిమాండు చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఎ.పి.పి.ఎస్.సి) నుండి గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్ వెలువడుతుంది అని నిరుద్యోగులు గత 4 ఏళ్లుగా ఎదురు చూసారని, సరైన టైమ్ తో జాబ్ క్యాలండర్ విధానం లేకపోవడం, నోటిఫికేషన్ వెలువడకపోవడం అర్హత లేకుండా పోయిందన్నారు. లక్షలు వెచ్చించి కోచింగ్ లు తీసుకొన్న నిరుద్యోగులు ఏపీపీఎస్సీ నిర్దేశించిన గరిష్ఠ వయోపరిమితి 42 ఏళ్ల దాటిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. వయోపరిమితి దాటిపోవడం కారణంగా ఉద్యోగ పరీక్షలకు అనర్హత కావడాన్ని తీవ్ర ఆందోళన చెందుతున్నారని, జీవో నంబర్ 109 ను సవరించి ప్రభుత్వ ఉద్యోగులకు, జనరల్ అభ్యర్థులకు వయోపరిమితి 18 సంవత్సరాలు నుండి 47 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని బిర్లంగి స్పష్టం చేశారు. గత 4 ఏళ్లుగా ప్రభుత్వం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం నిరుద్యోగులు స్వయం కృతం కాదు కావున 47 ఏళ్ల కు పెంచి పరీక్షలు కోసం ఎదురు చూసిన అందరికీ అవకాశం ప్రభుత్వం కల్పించాలని బిర్లంగి ఉమామహేశ్వరరావు పునరుద్ఘాటించారు.

మెళియాపుట్టి మండలంను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఖరీఫ్ పంట కాలంలో సకాలంలో వర్షాలు పడక వరిపంటకు నీరు అందక పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టపోతున్నారని అధికారులు స్పందించి మెళియాపుట్టి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించా లని కోదుకోళిగాం రైతులు డిమాండ్ చేశారు. గురువారం ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు లేక వరి ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో పాటు భూములను కౌలుకు తీసుకున్న కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక యజమానికి డబ్బులు చెల్లించలేని దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతు కష్టాలను గుర్తించి కరువు ప్రాంతంగా గుర్తించి రైతులను ఆదుకోవాలని కోరారు.

నేడు బారువలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం బారువలో గల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కె.బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి రక్తదాతకు ఆయుష్మాన్ భారత్ ద్వారా 3లక్షల రూపాయల ఇన్సురెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రక్తదాతలు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో రావలెను.

ఘనంగా శివలింగానికి జలాభిషేకం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయ%శీ%లో శివలింగానికి 1108 బిందెలతో దేవాలయ అర్చకులు శంకర్ స్వామి, నిరంజన్ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి జలాభిషేక కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముందుగా,గృత యజ్ఞం,నామ సంకీర్తన,గీత పరాయణం,సుందర కాండ,విరాట్క పరాయణం పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమం కు రాధా క్రాంతి ప్రింట్ పాడే పంతులుచే చేపట్టారు.అనంతరం నిరంజన్ స్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమం లోక కళ్యాణార్థం నిర్వహించడం జరిగిందనీ అలాగే వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రామలింగేశ్వర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, చుట్టుపక్క గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనుక్షణం అప్రమత్తతో ఉండాలి

విద్యుత్ ఎఈ రమణమూర్తి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : విద్యుత్ సంబంధమైన పనులు చేసేటప్పుడు అనుక్షణం ప్రతి ఒక్కరు అప్రమత్తతో వ్యవహరించాలని మెళియాపుట్టి విద్యుత్ ఎఈ టీ.వి. రమణమూర్తి అన్నారు. విద్యుత్ మన భద్రతా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ కార్యాలయం నుండి చాపర గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ లైన్లు క్రింద నుండి ఎటువంటి నిర్మాణాలు చేయరాదని, ఇనుప చువ్వలు, లోహాలు విద్యుత్ తీగలున్న ప్రదేశంలో పైకి ఎత్తరాదన్నారు. అలాగే విద్యుత్ సంబంధమైన పలు అంశాలపై నినాదాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విద్యుత్ సిబ్బంది తదితరులున్నారు.

శ్రీ కృష్ణాపురంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం పాలతలగం పంచాయతీ శ్రీకృష్ణాపురం (వానివానిపేట) మెయిన్ర హదారి కూడలి వద్ద ఉన్న మాజీ కేంద్రమంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రమనాయుడు విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సూరపు లక్ష్మ. నాయుడు, కొండాల చిట్టయ్య, బాడన రాజశేఖర్, బుజ్జి, టంకాల రామారావు, పాలిన వసంతరావు, వాసుతో పాటు, పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలతలగాము, చింతాడపేట, శ్రీ కృష్ణాపురంతో పాటు పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.